క్లుప్తంగా

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలని టీజీవీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్త అఖిల్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యా వ్యవస్థను పటిష్టపర్చడంతో పాటు ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని కేంద్రం

వేములపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధి కనబరచలేదని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రెమడాల పరుశురాములు అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ దళితులకు సబ్‌ప్లాన్ కింద 1,65,597కోట్లు కేటాయించారని, గత బడ్జెట్‌తో పోలిస్తే అంకెల్లో పెరుగుదల ఉంది కానీ గతేడాది కేటాయించిన బడ్జెట్‌లో 40శాతం నిధులు ఖర్చు చేయలేదన్నారు. దళితులకు కేటాయించిన బడ్జెట్‌ను సమగ్రంగా ఖర్చు చేసి వారి అభివృద్ధికి పాటుపడాలన్నారు. దళితులకు విద్యా, వైద్యం, ఉపాధి, విదేశీ చదువుల కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

'హలో బీసీ చలో ఢిల్లీ' కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 9వ తేదీల్లో 'హలో బీసీ చలో ఢిల్లీ' కార్యక్రమ కరపత్రాన్ని శుక్రవారం స్థానిక ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఆ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణంరాజు, సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పాగుల సైదులు, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్నగౌడ్, ఆ సంఘం నాయకులు నల్లగంతుల నాగభూషణం, కార్తీక్, అశోక్, ఫర్వేజ్,. రాణి, బేబి, శివ, సతీష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత


స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సభ్యులు

చింతపల్లి : మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్, గడియగౌరారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలతో పాటు చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పీఆర్‌ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొండూరు భవాని మాట్లాడుతూ పీఆర్‌ఆర్ ఫౌండేషన్ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా మెటీరియల్ ఇచ్చి ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాండురంగారావు, హెచ్‌ఎం వాణి, అన్వర్, శశికళ, కవిత, భాగ్యలక్ష్మి, సునిత, రయీసున్నిసాబేగం శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అంధుల గాన కచేరి


కచేరి వింటున్న విద్యార్థులు

హాలియా : స్థానిక కృష్ణవేణి హైస్కూల్‌లో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఇట్రాడ్ సోచ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంధుల గాన కచేరి విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. అంధులు ఆలపించిన అద్భుతమైన పాటలు విద్యార్థులను అలరించాయి, ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంగ వైకల్యం శరీరానికి మాత్రమేనని ప్రతిభకు అడ్డుకాదని విద్యార్థులకు ఆయన సూచించారు. విద్యార్థులందరూ తమ ఆత్మ విశ్వాసంతో లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం

కొండమల్లేపల్లి : సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో శుక్రవారం కొండమల్లేపల్లి మండలంలోని కొల్‌ముంతలపహాడ్, చిన్నఅడశర్లపల్లి, వర్ధమానిగూడెం, దేవరోనితండా సర్పంచులు సర్పంచ్‌గా పని చేసిన రవినాయక్,, గడ్డం శ్రీరాములు, శంకర్ నాయక్, రాకేశ్‌నాయక్‌లను కొండమల్లేపల్లిలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో స్కానింగ్ సౌకర్యం కరువు

- ప్రాంతీయ వైద్యశాలలో ఇబ్బందులు పడుతున్న గర్భిణులు
- ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను ఆశ్రయిస్తున్న వైనం
- ఆర్థికంగా నష్టపోతున్నామంటూ ఆవేదన


మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ డివిజన్ పరిధిలో అతి పెద్ద ఏరియా ఆస్పత్రి, జిల్లా ఆస్పత్రిగా సైతం అప్‌గ్రేడ్ అయ్యి అదనంగా మరో వంద పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఆస్పత్రిలో గర్భిణులకు స్కానింగ్ సౌకర్యం లేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను ఆశ్రయిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆస్పత్రులను ఆధునీకరించడంతో పాటు వైద్యుల సంఖ్యను గణనీయంగా పెంచింది. అంతేగాక మగపిల్లాడు పుడితే రూ.10వేలు, ఆడపిల్ల పుడితే రూ.12వేల అందజేస్తుండడంతో ప్రభుత్వం ఆస్పత్రులకు రోగుల తాకిడి పెరిగింది. గతంలో రోజూ 50మందికి పైగా గర్భిణులు పరీక్షల కోసం వచ్చేవారు. ప్రస్తుతం వారి సంఖ్య గణనీయంగా పెరిగి రోజూ 150మందికి పైగా గర్భిణులు వస్తున్నారు. అందుకనుగుణంగా గైనకాలజిస్టుల సంఖ్యను సైతం నలుగురికి పెంచి వైద్య సేవలను మెరుగపర్చారు. .

గర్భిణులపై ఆర్థిక భారం

గర్భిణి అని తెలిసిన నాటి నుంచి వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ నెలలు నిండే వరకు కనీసం మూడు సార్లు స్కానింగ్ తీయాల్సి ఉంటుంది. బిడ్డ ఎదుగుదల గురించి వైద్యులు ఎప్పటికప్పుడు తెలుసుకుని మందులు అందజేస్తారు. అదే విధంగా ఆరు నెలలు నిండిన తరువాత టిఫా స్కానింగ్ చేసి బిడ్డ అవయవాలు, వాటి పనితీరు పరిశీలించేందుకు స్కానింగ్ చేయాల్సి ఉంటుంది. కాగా సాదరణ స్కానింగ్ ఖర్చు రూ.8వందలు ఉండగా టిఫా స్కానింగ్ రూ. 2500 ఉంటుంది. దీంతో ఒకో గర్భిణీ స్కానింగ్‌ల కోసమే రూ.5వేలకు పైగా ఖర్చు చేస్తున్నారు.

రోజుకు 60కి పైగా స్కానింగ్‌లు

ఏరియా ఆస్పత్రికి వచ్చే గర్భిణుల్లో రోజుకు 60మందికి పైగా స్కానింగ్ చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. దీంతో వారంతా గైనకాలజిస్టులు సూచించిన స్కానింగ్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. సదరు గైనకాలజిస్టులు ఆ స్కానింగ్ సెంటర్లతో ఒప్పందం కుదుర్చుకుని ఆ స్కానింగ్ సెంటర్లకు మాత్రమే పంపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి ఏరియా ఆస్పత్రిలో స్కానింగ్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆస్పత్రిలోనే స్కానింగ్ సౌకర్యం కల్పించాలి



ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకునే స్థోమత పేద, మధ్య తరగతి ప్రజలకు ఉండదు. దీంతో ఈ మధ్య కాలంలో ఎక్కువగా ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నారు. పేదలు ఎక్కువగా వచ్చే ఏరియా ఆస్పత్రిలో స్కానింగ్ పేర్పాటు చేయకపోవడం దారుణం. అధికారులు స్పందించి ఏరియా ఆస్పత్రిలోనే ఉచితంగా స్కానింగ్ తీసే విధంగా చర్యలు తీసుకోవాలి.

– పోలేబోయిన వరలక్ష్మి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు

ఉన్నతాధికారులకు నివేదించాం



ఏరియా ఆస్పత్రిలో స్కానింగ్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఉన్నతాధికారులకు నివేదించాం. స్కానింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఆస్పత్రికి వచ్చే సాధరణ రోగులతో పాటు గర్భిణుల సంఖ్య పెరిగింది. అందుకనుగునంగా మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాం. త్వరలోనే స్కానింగ్ ఏర్పాటు చేయడంతో పాటు రేడియాలజిస్టును కేటాయించనున్నారు.

– డాక్టర్ శ్రీనివాస సమరథ్, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్

సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలి

నిడమనూరు : ఎడమకాల్వకు నీరు వదిలి ఖమ్మం తీసుకెళ్తున్న వారు ఆయకట్టులోని చెరువులు, కుంటలు నింపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను కోరారు. శుక్రవారం మండలంలోని సూరేపల్లి మేజర్ పరిధిలో ఎండిన వరి పొలాలను సందర్శించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా పరిధిలో చెరువులు, కుంటలు నింపాలని, మేజర్లకు సాగునీటిని విడుదల చేయాలని కోరాడు. ఆయన వెంట సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, రైతులు దుండిగల చిన నర్సింహ్మా, మొసంగి మల్సూరు, ఎల్లయ్య, ఎలమంద, శివ, గంగయ్య, బక్కయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.


ఎండిన పొలాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ ఎంపీ అభ్యర్థిత్వానికి రఘువీర్‌రెడ్డి దరఖాస్తు


గాంధీ భవన్‌లో దరఖాస్తు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డికి టికెట్ కావాలంటూ ఆయన సోదరుడు, సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి గాంధీ భవన్‌లో శుక్రవారం దరఖాస్తు చేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకుడు మిట్టపల్లి వెంకటేశ్ ఉన్నారు.

సీఐ, ఎస్‌ఐలకు సన్మానం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ రూరల్ సీఐగా వీరబాబు, ఎస్‌ఐగా సతీష్‌వర్మలు నూతనంగా బాధ్యతలను స్వీకరించడంతో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు గుండు నరేందర్, వెంకట్‌రెడ్డి, లింగంపల్లి వెంకన్న, దొండ వీరయ్య, పరికల సైదులు, పెద్ద ఎడుకొండలు పాల్గొన్నారు.


రూరల్ సీఐని సన్మానిస్తున్న కాంగ్రెస్ మండల నాయకులు

అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

హాలియా : అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఫైర్ స్టేషన్ ఎస్ఐ జానయ్య అన్నారు. హాలియా అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని టైం స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు సంభవించ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఎస్ఐ జానయ్య మాట్లాడుతూ ప్రధానంగా ఎండా కాలంలో అగ్ని ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అగ్ని ప్రమాదాలకు గురికాకుండా అగ్నిని ఎలా ఆపాలి, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఫైర్‌స్టేషన్ ఎస్ఐ జానయ్యను పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టైం స్కూల్ డెరెక్టర్ మందా నరేందరెడ్డి, ప్రిన్స్‌పాల్ కత్తి కోటిరెడ్డి, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


టైం స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ స్టేషన్ ఎస్ఐ జానయ్య

దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : ఈనెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కొండమల్లేపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోహర్ లాల్, రాము, సక్రు, ఆర్.రాందాస్, ఆర్.శంకర్, బిచ్చనాయక్, పకీర, ఆర్.బాల, హేము,సుక్య నాయక్, పాల్గొన్నారు.

డిండి : కార్మికుల సమస్యలు పరిష్కరించాని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదిన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ మైనోద్దీన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని కందుకూర్ గ్రామంలో నూతనంగా నిర్మించే కార్మిక సంఘం భవన నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు దేవయ్య, ప్రవీణ్, కుర్మయ్య, సుధాకర్, నాగరాజు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ్‌ను కలిసిన రఘువీర్‌రెడ్డి


ఇన్‌చార్జ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రఘువీర్‌రెడ్డి

హాలియా : తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని హైదరాబాద్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏఐసీసీ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీకి ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఓటరు నమోదు గడువు పెంచాలని వినతి


సీఈఓ వికాస్‌రాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న లింగం గౌడ్

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువు పెంచాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవనంలో చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్‌ను కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. నల్లగొండ, ఖమ్మం, వర ంగల్ పట్టుభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువును ఈనెల చివరి వరకు పెంచాలని, గతంలో ఓటు వేసిన పాత ఓటర్లు కూడా ఓటు నమోదు చేసుకోవాలని పేర్కొనడంతో తిరిగి వారు దరఖాస్తు చొరవ చూపడం లేదని ఆ పత్రంలో తెలిపారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

కొండమల్లేపల్లి : డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ.సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డిలు కోరారు. శుక్రవారం వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 6వ తేదీలోగా డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, బక్కలయ్య, స్వామి నందీశ్వర్ పాల్గొన్నారు.

ఘనంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన నివాసంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు.

మిర్యాలగూడ : శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హాజరై కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచారు.

గుత్తాకు శుభాకాంక్షలు

హాలియా : తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని నల్లగొండలోని వారి నివాసంలో శుక్రవారం మలిదశ ఉద్యమకారుడు, నల్లగొండ జిల్లా కౌన్సిలర్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, గంగభవాని దంపతులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దవూర: శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్, ఆర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, నాయకులు శివాజీనాయక్, మెండె సైదులు, రామలింగయ్య, కిషన్‌నాయక్, శశిధర్‌రెడ్డి, శ్రీనివాసచారి, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చింతపల్లి : తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

నాగార్జునసాగర్ : తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నందికొండలో ఘనంగా నిర్వహించారు. హిల్‌కాలనీలోని ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.


మిర్యాలగూడ : బీఆర్‌ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే


నందికొండలోని గుత్తా నివాసంలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


గుత్తాకు శుభాకాంక్షలు తెలుపుతున్న వర్ర వెంకట్‌రెడ్డి దంపతులు

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

పెద్దవూర : పరీక్షల సమయం సమీపిస్తుండటంతో విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఐ అజ్మీరా రమేష్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఉపాధ్యాయులు ఏరోజు చెప్పిన పాఠాలను ఆరోజే చదవాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదవితేనే అనుకున్న ఫలితాలను సాధించవచ్చన్నారు. చెడు అలవాట్ల కు దూరంగా ఉండాలని, పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాములు, ఎస్టీ హాస్టల్ వార్డెన్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు శైలజ, కృష్ణయ్య, రామ్మోహన్, శంకర్, పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ రమేశ్

ఐఐఐటీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022–23 సంవత్సరానికి పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి ఐఐఐటీ బాసరలో ప్రవేశం పొందిన మునగాల శృతి, గిరి ప్రణతి, రావుల అనిల్‌లకు గణిత ఉపాధ్యాయు శ్రీపతిరావు కుమార్తె చందన, కుమారుడు చరణ్‌లు రూ.2వేల నగదు ప్రోత్సాహం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం వారి తల్లిదండ్రులను సన్మానించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీపతిరావు, సముద్రాల శ్రీనివాస్, అక్కిరెడ్డి, చంద్రయ్య, దయాకర్, జగదీశ్, నాగరాజు, లోక్యనాయక్, పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారులు బాధ్యతల స్వీకరణ


రంగుండ్లలో ప్రత్యేకాధికారుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ ఖాజాఅస్గర్‌అలీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు గ్రామస్తులు, గ్రామస్థాయి అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఏసమస్యలు ఉన్నా పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

లక్ష్మమ్మకు నివాళి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం : మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన త్రిపురారం పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్ తల్లి లక్ష్మమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బెజ్జికల్‌లో నాగేందర్ ఇంటికి వెళ్లి లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బండారు ప్రసాద్, ఇంజం రాం రెడ్డి, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు ప్రత్యేకాధికారులు వీరే..

మిర్యాలగూడ : మండలంలోని 46 గ్రామపంచాయతీల సర్పంచ్‌ల పదవీకాలం శుక్రవారం ముగియడంతో వారి స్థానంలో 16మంది గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా జిల్లా కలెక్టర్ నియమించినట్లు స్థానిక ఎంపీడీఓ గర్లపాటి జ్యోతిలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఆలగడప, సుబ్బారెడ్డిగూడెంలకు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సంపత్‌కుమార్, అవంతీపురం, బాదలాపురంలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మౌనిక, రాయినిపాలెం, ముల్కలకాల్వ, జాలుబాయితండాలకు డీటీ రఘు, రుద్రారం, లక్ష్మీపురం, కొత్తపేటలకు నీటిపారుదలశాఖ ఏఈఈ విజయలక్ష్మీ, కొత్తగూడెం, కిష్టాపురంలకు టీ.వీరారెడ్డి, చింతపల్లి, సీత్యాతండా, టీక్యాతండాలకు ఏఈఈ మధుసూదన్‌రావు, వెంకటాద్రిపాలెం, జంకుతండాలకు మండల పరిషత్ సూపరింటెండెంట్ కరుణాకర్‌రావు, గూడూరు, హట్యాతండా, బోట్యానాయక్‌తండాలకు ఎంఏఓ సరిత, జప్తివీరప్పగూడెం, అన్నారం, భల్లునాయక్ తండా, జటావత్‌తండాలకు నీటిపారుదల ఏఈఈ ఎం.శ్రీనివాస్, శ్రీనివాస్‌నగర్, దుబ్బతండా, ధీరావత్‌తండాలకు నీటి పారుదల ఏఈఈ వెంకటరమణ, తుంగపాడు, సామ్యగానితండా, లావూడితండాలకు రవినాయక్ హార్టికల్చర్ ఆఫీసర్, చిల్లాపురం, భాగ్యగోపసముద్రంతండా, కుంటకిందితండాలకు ఏఈఈ శ్రవణ్‌రెడ్డి, వాటర్‌ట్యాంక్‌తండా, కుర్యాతండా, గోగువారిగూడెం, ఐలాపురంలకు రామకృష్ణ, తక్కెళ్లపాడు, జేత్యాతండా, దొండవారిగూడెంలకు డి.హరిబాబు, యాద్గార్‌పల్లి, కాలువపల్లితండాలకు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మీలు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

నిడమనూరు ప్రత్యేకాధికారులు వీరే

నిడమనూరు: గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్స్‌ను ప్రభుత్వం నియమించింది. శుక్రవారం నుంచి వీరు ఆయా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించనున్నారు. మండల కేంద్రమైన నిడమనూరుకు స్పెసల్ ఆఫీసర్‌గా ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, తుమ్మడం, పార్వతీపురం, ఐకేగూడలకు తహసీల్దార్ క్రిష్ణయ్య, రేగులగడ్డ, నారమ్మగూడెంలకు జీ వరలక్ష్మి, వలభాపురం, వడ్డెరగూడెంలకు రాజేశ్వరి, రాజన్నగూడెం, శాఖపురం, మార్లగడ్డ క్యాంపులకు ప్రవీన్ రాజా, బంకాపురం, వెనిగండ్లలకు డి. సునీత, ముకుందాపురం, బొక్కమంతులపాడ్, వెంగన్నగూడెంలకు విజయ్, గుంటిపెల్లి, వేంపాడ్‌లకు బి.రమేష్, ముప్పారం, గుంటుకగూడెం, సోమోరిగూడెంలకు మునికృష్ణయ్య(ఏఓ), యర్రబెల్లి, బంటువారిగూడెంలకు రామలింగయ్య, మారుపాక, వెంకటాపెరం, ఎర్రగూడెంలకు ఎంఏ రషీద్, ఊట్కూర్, నందికొండవారిగూడెంలకు గ్రీష్మారెడ్డిలను నియమించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు


ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ శ్రీలక్ష్మి

చింతపల్లి : ఎరువుల దుకాణదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని, ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల దుకాణాల్లో అమ్మకాల వివరాలను రికార్డులను ప్రతి రోజు పొందుపర్చాలని సూచించారు. యాసంగిలో వేసిన పంట వివరాలను సర్వే నెంబర్ల వారగా వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద నమోదు రైతులుమోదు చేసుకోవాలని కోరారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి శ్రావణికుమారి తదితరులున్నారు.

కబడ్డీ క్రీడాకారుడికి ఆర్థిక సాయం

పెద్దవూర : జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైన మండలంలోని వెల్మగూడెం గ్రామానికి చెందిన చింతల హనుమాన్‌కు ధర్మరక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన చింతల హనుమాన్ ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఖర్చులకు సైతం డబ్బులు లేకపోవడాన్ని తెలుసుకున్న ధర్మరక్ష ఫౌండేషన్ చైర్మన్ అనుముల నవీన్ ఆధ్వర్యంలో సభ్యులు ఢిల్లీకి వెళ్లడానికి రూ.5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చిట్టిమళ్ల సరేష్, సిద్ధాంతి కృష్ణ, కృష్ణ, ఉపాధ్యక్షుడు ఫణికుమార్, నర్సింగ్ స్వాతి, అనుముల దేవి, నాగరాజు, వెంకట్, సైదులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలి

కొండమల్లేపల్లి : ఇంటర్ ప్రాక్టికల్స్‌ను పకడ్బందీగా నిర్వహించాలని హైపవర్ కమిటీ సభ్యులు బి.ధన్‌రాజు, ఎస్.శ్రీనివాసులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి ప్రకర్ష శ్రీక్రాంతి, ఎస్టీ గురుకుల కళాశాలలో నిర్వహిస్తున్న ప్రాక్టికల్స్‌ను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తగిన సౌకార్యాలు, వసతులు కల్పించాలని సూచించారు. వారి వెంట డీఓ మర్రి పెంటయ్య, అంజిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఏఓ ఎర్రమద గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్‌కు ఫోన్ నంబర్ లింక్ చేసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ వినియోగదారులు ఫోన్ నంబర్‌ను కరెంట్ మీటర్‌కు లింక్ చేసుకోవాలని ట్రాన్స్‌కో డీఈ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోన్ నంబర్ లింక్ ఉంటే విద్యుత్ బిల్లుల వివరాలు మీ నంబర్‌కు సమాచారం వస్తుందని తెలిపారు. బిల్లు కట్టపోయిన , మెస్సెజ్ ద్వారా తెలియజేస్తుందని తెలిపారు. ఈ లింక్‌ను నేరుగా విద్యుత్ కార్యాలయంలో కానీ, మీటర్ రీడింగ్ సిబ్బందికి చెప్పి చేయించుకోవాలని కోరారు.